


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 31 డిసెంబర్ 2024 5 పేజీలు




# వీడని చిక్కుముడి..!

## - పోలీసులకు సవాలుగా మారిన ముగ్గురి ఆత్మహత్యల కేసు
## - ఆధారాలు లభించక ఎలా ముందుకు వెళ్లాలో తెలియని పరిస్థితి



**సూర్య కామారెడ్డి**

సంచలనం సృష్టించిన ఎస్సై, కానిస్టేబుల్, ఆపరేటర్ ఆత్మహత్యల కేసులో చిక్కు ముడి వీడడం లేదు. పోలీసులు నాలుగు రోజులుగా విచారణ కొనసాగిస్తున్నారు. వివిధ కోణాల్లో ఆధారాలు సేకరించే పనిలో పడ్డారు. అయితే చనిపోయిన వారే బాధితులు, నిందితులు కావడంతో పోలీసులకు కేసును ఛేదించడం సవలుగా మారింది. ముగ్గురూ మరణించడంతో విచారణలో ఏ విధంగా ముందుకు వెళ్లాలో, కేసును ఎలా ఛేదించాలో తెలియక పోలీసులు ఉక్కిరిబిక్కిరి అవుతు న్నట్లు తెలుస్తోంది. కేసులో ముఖ్యమైన ఆధారాలు ఏమీ లభించే ఆస్కారం కనిపించడం లేదని దీంతో కేసును ముగించే యోచనలో పోలీసులు ఉన్నట్లుగా తెలుస్తోంది.

**ఆధారాల కోసం ప్రయత్నించినా..**


ఆత్మహత్యల కేసులో ఏం జరిగిందో తెలుసుకునేందుకు ముగ్గురి కాల్ డేటా, వాట్సాప్ చాటింగ్ ఇతరత్రా వివరాలను సేకరించేందుకు పోలీసులు చేయని ప్రయత్నాలు లేవు. అయితే ఈ కేసులో ఎస్సై ఫోన్ కీలకం కావడం, ఆయన ఫోన్ లాక్ ఓపెన్ కాకపోవడం కేసులో పెద్ద చిక్కుముడిగా మారిందని తెలుస్తోంది. ఎస్సై ఫోన్ ఓపెన్ అవుతుందన్న నమ్మకం కూడా లేదనే ప్రచారం సాగుతోంది. ఒకవేళ ఏవైనా ఆధారాలు లభించినా.. ఎవరినైనా అరెస్ట్ చేయడమో, శిక్షించడమో జరిగే అవకాశం లేదు. దాంతో కేసులో ఎలాంటి ఆధారాలు లభించలేదని, ముగ్గురి ఆత్మహత్యలపై వచ్చిన వాదనలు కేవలం పుకార్లు మాత్రమేనని చెప్పి పోలీసులు కేసును క్లోజ్ చేసే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే ముగ్గురి ఆత్మహత్య ఘటన మిస్టరీగానే మిగిలిపోనుంది.



## నిజామాబాద్ జిల్లాలో
# సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రముఖులు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2025ను సోమవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల వాస్తవ సమస్యలను పత్రికలు అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని, సూర్య పత్రిక ఆ మంచి సాంప్రదాయాన్ని కొనసాగిస్తుండడం అభినందనీయమని అన్నారు.





## తెలంగాణ పాలిట
# శనిలా దాపురించిన కాంగ్రెస్ పార్టీ

- అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురవుతున్నారు
- రుణమాఫీలో మోసం.. రైతు భరోసా పేరిట దగా
- రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు
- మహిళా భద్రతను గాలికొదిలేసిన సీఎం రేవంత్ రెడ్డి
- మహిళా భద్రతపై సీఎం ప్రత్యేకంగా సమీక్షించాలి
- కాంగ్రెస్ పాలనలో నిజామాబాద్ అనాథగా మారింది
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ పాలిట కాంగ్రెస్ పార్టీ శనిలా దాపురించిందని, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి, మోసానికి గురవుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కల్లిబొల్లి మాటలు చెప్పి, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దుష్టపరిపాలనకు తెరతీసిందని ధ్వజమెత్తారు. రైతు రుణమాఫీ పూర్తిగా చేయ కుండా రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి... ఇప్పుడు రైతు భరోసాకు అనేక షరతులు విధించే ప్రయత్నం చేస్తూ దగా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదన్న విషయం డీజీపీ వెల్లడించిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని ప్రస్తావించారు. అక్రమ కేసులు బనాయిస్తూ సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని తెలిపారు. సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల పాటు ప్రజలను కేసీఆర్ కన్నబిడ్డలను చూసుకున్నట్లుగా (మిగతా 2లో)



## ఈ ఏడాదిలో కామారెడ్డి జిల్లాలో
# పెరిగిన నేరాలు

## - జిల్లా ఎస్పీ సింధు శర్మ - వార్షికనివేదికలో వెల్లడి

**సూర్య కామారెడ్డి క్రైమ్**

కామారెడ్డి జిల్లాలో అన్ని రకాల క్రైమ్ రేటు పెరిగింది. గత ఏడాది5578 కేసులు కాగా ఈ ఏడాది 6006 కేసులు నమోదు కావడమే దీనికి నిదర్శనం. సోమవారం జిల్లాఎస్పీ కార్యాలయం లో ఎస్పీ సింధు శర్మ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వార్షిక క్రైమ్ రేట్లను వివరించారు. ఆస్థి సంబంధించిన నేరాలు 708 కాగా హత్యలు 38 కిడ్నాప్లు 35 రేప్ కేసులు 60 నమోదయ్యాయని ఆమె తెలిపారు. రోడ్డు ప్రమాద కేసులు 1441 నమోదు కాగా స్పెషల్ లోకల్ కేసులు 561 మిస్సింగ్ కేసులు 535 నమో దయాయని అన్నారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది హత్యాల రేటు 28.35 పెరి గాయన్నారు. ఈ సంవత్సరంలో జరిగిన 37 హత్యలలో 10 కుటుంబ తగాదాలు ఆరు వివాహేతర సంబంధాలు నాలుగు ఆస్తి తగాదాలు రెండు భూతగాదాలు రెండు పాత కక్షలు ఒకటి ప్రేమ వ్యవహారము మరి ఒకటి ఆకస్మిక సంఘటన వలన జరిగాయని (మిగతా 2లో)



# కామారెడ్డి అదనపు ఎస్పీగా చైతన్య రెడ్డి

**సూర్య కామారెడ్డి క్రైమ్**

కామారెడ్డి అదనపు ఎస్పీగా చైతన్య రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు. అడిషల్ ఎస్పీగా నరసింహారెడ్డి పనిచేస్తుండగా జిల్లాకు మరొక అదనపు ఎస్పీగా చైతన్య రెడ్డిని ప్రభుత్వం నియమించింది.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.



# తెలంగాణ పాలిట శనిలా దాపురించిన కాంగ్రెస్ పార్టీ

(మొదటి పేజి తరువాయి)

చూసుకున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని చెప్పారు. రైతు బంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని, రైతు కూలీలకు కూడా సాయం చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటికీ ఏం చేయలేదని ఎండగట్టారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వడం, కళ్యాణ లక్ష్మిలో భాగంగా తులం బంగారం ఇవ్వడం ఏమైందని ప్రశ్నించారు. హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని, ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతీ మూడు గంటలకు మహిళలపై ఒక అత్యాచారం జరుగుతోందని, ప్రతీ ఐదు గంటలకు ఒక మహిళా కిడ్నాప్ అవుతోందని డీజీపీ వెల్లడించిన గణాంకాలు తెలియజేస్తున్నాయని గుర్తు చేశారు. మహిళా భద్రత కోసం కేసీఆర్ షీటీమ్స్ ఏర్పాటు చేస్తే... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం మహిళా భద్రతను గాలికొదిలేశారని విమర్శించారు. పోలీసులు కాంగ్రెస్ నేతలు చుట్టూ తిరగడం తప్పా ఏం చేయడం లేదని, కేసీఆర్ హయాంలో పోలీసులు పీపుల్స్ ఫ్రెండ్లీగా ఉండేది... ఇప్పుడు కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్ జరుగుతోందని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవడం దారుణని, సీఎం రేవంత్ రెడ్డి మహిళా భద్రతపై ప్రత్యేకంగా సమీక్షించాలిని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగమంటూ తిరుగుతుంటే... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎప్పుడూ లేనట్లు కాంగ్రెస్ హయాంలో రెండు పెద్ద ఎన్ కౌంటర్లు జరిగాయని గుర్తు చేశారు. తుపాకి మోతలు ఉండవద్దన్న లక్ష్యంతో పరిపాలన చేసిన వ్యక్తి కేసీఆర్ అని చెప్పారు. ఇవాళ రేవంత్ రెడ్డి శాంతి భద్రతలకు భగ్నం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు మాత్రం విడుదల చేసిందని అన్నారు. పనులు సాగించని కాంట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులను నరకయాతన పెట్టడానికే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో రీసర్వే చేసే ముందు భూముల వివరాలు తెలియజేస్తూ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూముల రీసర్వే పేరిట ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద రాయన్న నమ్మకం ప్రజలకు, రైతులకు లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పై ప్రజలు నమ్మకం కోల్పోయారని, ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే రోజులు బీఆర్ఎస్ వేనని తేల్చిచెప్పారు.

**నిజామాబాద్ జిల్లా అనాథగా మారింది**

కాంగ్రెస్ పాలనలో నిజామాబాద్ జిల్లా అనాథగా మారిందని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. "జిల్లా నుంచి కనీసం ఒక మంత్రి కూడా లేరు. ఎంపీ ఉన్నా లేనట్లే... ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలకు పవర్ లేదు. ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులే అధికారిక కార్యక్రమాలకు హాజరవుతున్నారు." అని వ్యాఖ్యానించారు. ఆరు నెలల నుంచి నిజామాబాద్ కు పోలీసు కమిషనర్ లేకపోవడం దారుణమన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జాతీయ నాయకుడని చెప్పుకునే షబ్బీర్ అలీ ఇక్కడి నుంచే ఉన్నా... కనీసం కమిషనర్ ను నియమించకపోవడాన్ని ప్రజల గమనించాలని అన్నారు. ఏడాదికాలంలో ఒక్క రూపాయి కూడా మున్సిపాలిటీలకు ఇవ్వలేదని , కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక కొత్త పని చేపట్టలేదని విమర్శించారు. ఇసుకు దోపిడీని అడ్డుకుంటామని ప్రకటించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కలిపి 3 లక్షల 79 మంది బీఆర్ఎస్ పార్టీ రుణమాఫీ చేసిందని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కేవలం 2 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందని వెల్లడించారు. నిజామాబాద్ జిల్లాలో ఇంకా లక్షా 2 వేల మందికి, కామారెడ్డి జిల్లాలో 75 వేల మందికి రుణమాఫీ కాలేదని చెప్పారు. ఈ రైతులకు త్వరగా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీకి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, తక్షణమే నిధులు విడుదల చేసి... వర్సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై కమిటీలతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ లో హైడ్రా పెట్టినట్టు నిజామాబాద్ లో నిడ్రా పెడుతామని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం దారుణమని, బుల్డోజర్ తో ప్రజల ఆస్తులు కూలగొడు తామని హెచ్చరిస్తున్నారని ప్రస్తావించారు. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, కాబట్టి ప్రజల ఇళ్లపైకి బుల్డోజర్లను తీసుకెళ్తే మేము ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఈ పత్రిక సమా వేశంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా , జెడ్పీ చైర్మన్ విఠల్ రావు, నిజామాబాద్ మేయర్ నీతు కిరణ్ పాల్గొన్నారు.

# ఈ ఏడాదిలో కామారెడ్డి జిల్లాలో పెరిగిన నేరాలు

(మొదటి పేజి తరువాయి)

తెలిపారు. 35 హత్య కేసులలో నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా నేరస్తులకు తొందరలోనే శిక్ష పడే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆస్తి సంబంధిత నేరంలో65% కేసులను చేదించి నేరస్తులను అరెస్టు చేసి 53% సొత్తు ఇప్పటికే స్వాధీనం చేసుకుని బాధితులకు అందించడం జరిగిందని తెలిపారు. మిగతా నేరస్తులు అందరిపై ఆధారా లతో కోర్టు యందుచార్జెషీట్ వేయడం జరిగిందన్నారు. వారికి శిక్ష పడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. మహిళా సంబంధిత నేరాలు గత ఎడాది 361 నమోదు కాగా ఈ ఏడాది 517 కేసులు నమోదయ్యాయని తెలిపారు. దీంట్లో 12హత్యలు 2వరకట్నం మరణాలు 61రేప్ కేసులు, 3గృహహింస వలన ఆత్మహత్యలు 304 ,గృహహింస కేసులు,103,లైంగిక వేధింపులు 25, కేసులు ఉన్నాయన్నారు. డి.ఎస్.పి కార్యాలయాల అందులో కౌన్సిలింగ్ కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. జరిగిన సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నమూ జరుగుతుందన్నారుషీ టీమ్లు ప్రతి సబ్ డివిజన్ యందు చురుకుగా పనిచేస్తూ వెంటనే స్పందిస్తుందని అన్నారు. . ఈ ఏడాదిలో కార్యక్రమాలు712అవగాహన కార్యక్రమాల ు,2094హాట్ స్పాట్ లను విజిట్ చేయడం జరిగిందన్నారు. 72కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. స్కూల్లో యందు చేసిన అవగాహన కార్యక్రమాల వలన నాగిరెడ్డిపేట్ లింగంపేట్ గాంధారి బిక్కనూర్ నిజాంసా గర్,నసురుల్లాబాద్ స్కూళ్ల ఉపాధ్యాయులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాద కేసులు గత ఏడాది 501 కాగాఈసారి 513 కేసులు నమోదు కావడం జరిగింది అన్నారు. 230 మరణించగా 258 మంది గాయాల పాలు రోడ్డు ప్రమాదాలు అయ్యారని తెలిపారు. ఈ రోడ్ ప్రమాధాలలో%చీం% 44రహదారి పై 57%చీం%161 పై 18 %చీం%76 పై 25 ఇతర రోడ్లపై పంచాయతీ రాజ్ రోడ్లపై 51 మంది 64 మంది మరణించి నట్లు ఎస్పీ తెలిపారు. ఇదివరకు 2005 ఏ ఆర్ టి,టీం యొక్క రిపోర్ట్ ల పై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తరచుగా ప్రమాదాలు జరిగే చోట వేగ పరిమితి తగ్గించుట కొరకు సూచిక బోర్డులను రంబుల్ స్ట్రిప్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలు గత ఏడాది246 కాగా ఈ ఏడాది2005 మాత్ర మే నమోదు అయ్యాయని తెలిపారు. ప్రతి నెల మొదటి బుధవారం రోజున జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల యందు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం లో కదా లత్ ద్వారా జిల్లాలో సైబర్ నేరస్తుల మోసాలకు గురైన 279 మంది బాధితుల యొక్క వెలకట్టలేని విలువైన 33 లక్షల 14వేల 895 రూపాయలు బాధితులకు తిరిగి పొందే విధంగా కోర్టు ద్వారా మీద బ్యాంకు అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం నిషేధిత మత్తు పదార్థాలు కలిగి ఉన్న అమ్మిన రవాణ వ్యాపారం చేసిన వారిపై 31 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సుమారు వీరి వద్దనుండి 15 లక్షల 18వేల 705 విలువగల10.8 కిలోల గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు రెండు లక్షల విలువగల 20 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. టెక్నాలజీ ఉపయోగించి సుమారు 500 కేసులను చేదించడం జరిగిందన్నారు. ఇందులో సిసి కెమెరాల వలన సుమారు 100 కేసులను చేదించడం జరిగిందని తెలిపారు. తద్వారా ప్రజల విలువైన సొత్తు ఆభరణాలను రికవరీ చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కోర్టు యందు నిందితులకు లకు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. రాష్ట్రంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయ పరిధిలో కాకుండా జిల్లాలో వరసలో కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. డయల్ 100 మొత్తం 43033 కాల్స్ రాగా వీటిలో193 కేసులు నమోదు చేయగా మిగతావి వివిధ విభాగాలుగా అటెండ్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా డయల్ 100 నుండి సమాచారం అందిన వెంటనే అతి తక్కువ సమయంలోనే బాధితుల వద్దకు బ్లూ కోల్ట్ పెట్రోలింగ్ సిబ్బంది చేరుకునేలా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగు తుందన్నారు. ఏడాది స్మైల్ ముస్కాన్ జనవరి జూలై 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు 18 సంవత్సరాల లోపు కార్మికులుగా పనిచేస్తున్న 84 మందిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం తిరిగి వారిని బడిలో చేర్పించడం జరిగింద న్నారు. వాటిలో ఏడు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయా లని అమాయక ప్రజలు మోసగించ ాలని56 లక్షల90వేలు స్వాదినం చేసుకోవడం జరిగిందన్నారు. తయారుచేసిన 90000 వేల విలువ కలిగిన 500నోట్ల నకిలీ కరెన్సీని స్వాధీనపరచుకొని అందులోనే ఆరుగురు నేరస్తులను వారు ఉపయోగించిన సామాగ్రినం తటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత సమాజంలో ముఖ్యమైన ఆరు విషయాల పై సేఫ్టీ క్లబ్ కళాశాలలో ఏర్పాటు చేసి వెయ్యి మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆధ్వర్యంలో వారి కూడా 1) సైబర్ సేఫ్టీ క్లబ్ 2) రోడ్ సేఫ్టీ క్లబ్3) ఉమెన్ సేఫ్టీ క్లబ్4) ఆంటీ ర్యాగింగ్ ఆంటీ డ్రగ్స్5) సోషల్ రెస్పాన్సిబిలిటీ క్లబ్6) హెల్త్ అండ్ వెల్నెస్ క్లబ్ లపై అవగాహన ఒకరోజు శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలను మరణాలను తగ్గించడానికి 61 ప్రభుత్వ పాఠశాలలోని 122 మంది విద్యార్థులను సెలెక్ట్ చేసి రోడ్డు సేఫ్టీ అంబాసిడర్ గా ఎంపిక చేసి అవగాహన శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా హెల్మెట్ తప్పనిసరిగా రాంగ్ రోడ్డు నందు వాహనాల వేగ పరిమితికి మించి వెళ్లరాదని అవగాహన కార్యక్రమాల ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠా సభ్యులను అరెస్టు చేసి పరీక్షలకు ఉపయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. 4823 మంది హెడ్ కానిస్టేబుల్ నుండి ప్రతినెల ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సంబంధిత పై అధికారుల నంబర్లు తెలుపుతూ పోలీస్ స్టేషన్కు వెళ్లగానే కనిపించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. దీంట్లో భాగంగానే జిల్లా పోలీస్ కార్యాలయం కంప్లైంట్ సెల్ నెంబర్ 8712686142 ఏర్పాటు చేయడం. 2025 సంవత్సరంలో నేరాలు తగ్గే విధంగా ప్రజలందరికీ పూర్తి శాంతి భద్రతలతో కూడి న సమాజాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. న్యూ ఇయర్ వేడుకలు కూడా ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి 105 ఫిర్యాదులు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిం చాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 105ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాసరావు, ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పిం చారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ప్రజావాణి కార్యక్రమం.

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ముఖ్యమైన ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రఘురాం, ఎంఈఓ పూర్ణచందర్, మిషన్ భగీరథ రజిత. ఐకెపి ఎపిఎం సాయిల్. సంబంధిత శాఖ అధికారులు అధికారులు పాల్గొన్నారు.

## రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**సూర్య బోధన్**



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా 31 వ తేదీ మంగళవారం రాత్రి బోధన్ పట్టణంలో మరియు డివిజన్ లోని అన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయాని ఏ సీ పి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ., మద్యం సేవించి వాహనాలు నడపారాదని, రాంగ్ సైడ్ డ్రైవ్ , రాష్ డ్రైవింగ్ చేయ కూడదని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించరాదన్నారు. నూతన సంవత్సరం వేడుకలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.

# కోటి రూపాయల గ్రామపంచాయతీ స్థలాన్ని మింగేసిన అక్రమార్కులు

## - అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని గ్రామస్థుల ధర్నా
## - అట్టి స్థలంలో వ్యాయామశాల ఏర్పాటు చేస్తాం అధికారులు హామీ

**సూర్య, లింగంపేట్**

అక్రమ రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలని కోరుతూ లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో మండల కేంద్రానికి చెందిన వివిధ కుల సంఘాలు సోమవారం ధర్నా నిర్వహించారు. గతంలో గ్రామ పంచాయతీకి నాలుగు ప్లాట్లు కేటాయించారని వాటిని గుట్టు చప్పుడు కాకుండా గ్రామ పంచాయతీకి కేటాయించిన వ్యక్తులే అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ పోతగోని శంకర్ గౌడ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని భూమి యజమానులు ఎల్లమ్మ గుడి ప్రాంతంలో సర్వేనెంబర్ 1074లో రెండు ఎకరాల 24 గుంటల భూమిలో లేవు ప్లాట్లుగా మార్చి ప్లాట్లు విక్రయచేసే సమయంలో భూయజమానులు గ్రామపంచాయతీకి నాలుగు ప్లాట్లు కేటాయించడం జరిగిందన్నారు.ప్రస్తుతం




భూమి యజమానులు గ్రామపంచాయతీ తెలవకుండా గ్రామపంచాయతీ కేటాయించి నటువంటి నాలుగు ఫ్లాట్ లను ఒకరి పేరు మీద నుండి నలుగురు పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నారని గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలాన్ని గ్రామ పంచాయతీకే అప్పగిఇస్తూ రిజిస్ట్రేషన్ వెంటనే రద్దు చేయాలని పేర్కొన్నారు. అక్రమ రిజిస్ట్రేషన్ కు ప్రోత్సహించిన వారిపై అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చట్టపరగా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. లింగంపేట్ గ్రామస్తులు కుల సంఘాలవారు అక్రమ రిజిస్ట్రేషన్ చేస్తున్న వారి వద్దకు వెళ్లి అడుగుతే మాభూమి మా ఇష్టం గ్రామపంచాయతీ రాసిచ్చింది ఏమీ లేదని లేఔట్ చేయలేదని వారు చెప్పడంతో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.పూర్తి ఆధారాలు రికార్డులు సాక్షాలు మా దగ్గర ఉన్నాయని తెలిపారు.అనంతరం గ్రామస్తులు మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో నరేష్, ఎమ్మార్వో నరేందర్ లకు వినతిపత్రం అందజేశారు.గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలం వద్దకు వచ్చి ఎంపీడీవో, తహసిల్దార్ లు అట్టి ప్లాట్ల వద్దకు వచ్చి ప్లాట్లను పరిశీలించారు. గ్రామపంచాయతీ కేటాయించిన స్థలంలో గ్రామ యువకుల కోసం వ్యాయామశాల ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు వారు హామీ ఇచ్చారు.ధర్నాతో గంటపాటు ఎక్కడ వాహనాలు అక్కడ నిలిచిపోయాయి.ఈ ధర్నా కార్యక్రమంలో ఆయా కుల సంఘాల పెద్దలు గ్రామస్తులు వ్యాపారులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ట్రస్మా అథ్లెటిక్స్ పోటీలు

**సూర్య మాక్లూర్**

మాక్లూర్,ఆలూర్ యునైటెడ్ ట్రస్మా మరియు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన అథ్లెటిక్స్ పోటీలు సోమవారం ఘనంగా ముగిసాయి.ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ పోటీలు సాయంకాలం 5 గంటల వరకు నిర్వహించ బడ్డాయి. ప్రారంభ కార్యక్రమంలో సభా అధ్యక్షులు మాక్లూర్ మండల ట్రస్మ అధ్యక్షులు మహదేవ్ గంగాధర్ గౌడ్,ముఖ్య అతిథిగా ఆలూర్ మండల విద్యాధికారి నరేందర్,జిల్లా ట్రస్మ అధ్యక్షులు నిత్యానంద్ రాష్ట్ర నాయకులు జయ సింహ్ గౌడ్,ట్రస్మా జిల్లా ముఖ్య సలహాదారులు మామిడాల మోహన్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కపిల్, కార్యదర్శి రాజా గౌడ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.సాయంత్రం ముగింపు కార్యక్రమానికి ట్రస్మ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు,స్టేట్ అధ్యక్షులు శివరాత్రి యాదగిరి,మక్లూర్ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ,ఎస్ఐ రాజశేఖర్,ట్రస్మ స్టేట్






మరియు జిల్లా కార్యవర్గం హాజరై విద్యార్థులకు బహుమతులను షీల్డ్స్,మెడల్స్,ఓవరాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీ లని,సిపీఆర్ఎం హైస్కూల్,శ్రీ చంద్ర టెక్నో హైస్కూల్ ఐజెన్ స్కూల్,హొవార్డ్ పార్క్ హై స్కూల్,నరేష్ మెమోరియల్ స్కూల్,సరస్వతి కిడ్స్ స్కూల్ లకి అందజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించిన ట్రస్మా మాక్లూరు మండల కార్యవర్గాన్ని జిల్లా అసోసియేషన్ సభ్యులను మండల విద్యాధికారి సత్యనారాయణ అభినందించారు.ఈ సందర్భంగా మాక్లూర్ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ పసిప్రాయంలోని పిల్లల్లో అంతర్గతంగా ఉన్న ప్రతిభని వెలికి తీసి ప్రోత్సహించినట్లయితే పిల్లలు అద్భుతాలు సృష్టించగలరని, చదువుతోపాటు క్రీడలు తదితర అవకాశాలని విద్యార్థులు అందిపుచ్చుకొని అభివృద్ధిలోకి రావాలని హితవు పలికారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులని ప్రోత్సహిస్తున్న జిల్లా అథ్లెటెక్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజా గౌడ్, ట్రస్మా మాక్లూర్ మండల అధ్యక్షులు గంగాధర్ గౌడ్ ను మరియు గెలుపొందిన విద్యార్థులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

**- ట్రాస్మ మండల అధ్యక్షుడు మహదేవ్ గంగాధర్ గౌడ్**

ట్రస్మా జిల్లా అధ్యక్షుడు నిత్యానంద్,ట్రశ్మ స్టేట్ అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ మరియు ట్రస్మా జిల్లా సంఘం తరఫున జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయిలో తదుపరి జోనల్,జిల్లా స్థాయిలో ఈ పోటీలని నిర్వహించ తలపెట్టామని రాష్ట్రం లోనే మొదటి సారిగా ఈ పోటీలని నిజామాబాద్ జిల్లా సంఘం నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ఇప్పటికే నందిపేట్, నిజామాబాద్ పట్టణంలో నిర్వహించామని తదుపరి ప్రతి మండలంలో ఈ పోటీలు నిర్వహిస్తామని ఈ పోటీల నిర్వహించడంలో సహకరిస్తున్న అథ్లెటిక్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ముఖ్యంగా సెక్రెటరీ రాజ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జయసింహ గౌడ్, జిల్లా నాయకులు గోజూరి అరుణ్, మధు, మామిడల మోహన్,మాక్లూర్ మండల అధ్యక్షులు గంగాధర్ గౌడ్, శ్రీనివాస్,వేణు గోపాల్, నర్స గౌడ్, బాబూరావు,నర్సారెడ్డి మండల కార్యవర్గ సభ్యులు,పోటీలు నిర్వహించిన పిఈటిలు ప్రైవేట్ పాఠశాల పిఈటిలు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో సాధారణ తనిఖీ

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో సాధారణ తనిఖీ చేసినట్లు ప్రిన్సిపాల్ ఫిరోజ్ హైదర్ తెలిపారు. సోమవారం ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. జిల్లాలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన ప్రిన్సిపాల్ సమక్షంలో విద్యార్థులకు విద్య బోధన తీరును మరియు విద్యార్థులకు అందిస్తున్నటువంటి మధ్యాహ్న భోజన పనితీరును ఇతర అంశాలపై పరివేక్షణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల తనిఖీలు నవీపేట్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఆర్మూర్ ప్రిన్సిపల్ శ్యామ్, వర్ని ప్రిన్సిపల్ సతీష్, జక్రన్‌పల్లి ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## కెనడాలో క్రికెట్ పోటీలలో రాణించిన యువకుడు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన బోరెడ్డి అరవింద్ రెడ్డి కెనడాలో ఆడిన క్రికెట్ మ్యాచ్ లలో పరుగుల వరద పారిస్తున్నాడు. అక్కడ జరిగిన డొమెస్టిక్ క్రికెట్ పోటీలలో కేవలం 104బాల్స్ ఎదుర్కొని 193 రన్స్ చేశాడు. అనంతరం జట్టును గెలిపించాడు. ఉన్నత చదువుల కోసం కెనడాకు వెల్లిన బోరెడ్డి అరవింద్ రెడ్డి చదువుతో పాటు క్రికెట్‌లో విశేషంగా రాణిస్తూ కెనడాలో సత్తా చాటుతున్నాడు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు బోరెడ్డి బాలకిషన్ రెడ్డి-మంజులల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరవింద్ రెడ్డి చిన్నప్పటినుండి చదువుతోపాటు ఆటలలో చురుకుగా వ్యవహరిస్తూ ఈ స్థాయికి చేరాడని వారు చెప్పారు. భవిష్యత్తులో భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించడమే తన లక్ష్యమని అరవింద్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా అరవింద్ రెడ్డిని మండల వాసులు అభినందించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరవింద్ రెడ్డికి సహకార అందిస్తే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తాడని గ్రామస్తులు తెలిపారు.

## శాంతి భద్రతలకు ఆటంకం కలిసిన చర్యలు తప్పవు

**సూర్య రెంజల్**



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డిసెంబర్ 31 పార్టీల పేరుతో శాంతి భద్రలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ సాయన్న అన్నారు. సోమవారం ఆయన ప్రకటనలో తెలుపుతూ నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో పెట్టుకొని మద్యం సేవించి శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ముఖ్యంగా యువత మద్యం తాగి రాత్రి వేళలో వాహనాలను రోడ్డుపై తిప్పరాదని, కేకులు కట్ చేస్తూ హంగామాలు చేయవద్దని సూచించారు. మండలంలో పోలీస్ పీకెటింగ్ కొనసాగుతుందన్నారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా, ట్రాఫిక్ ఆంక్షలు పాటిస్తూ వేడుకలను జరుపుకోవాలన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**సూర్య రాజంపేట**



అప్పుల బాధతో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం రాజంపేట మండలంలోని ఆరెపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొమ్ము నర్సింలు(37) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.మృతుని భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పుష్పరాజు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్న పోలీసులు

**సూర్య-బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో 44వ జాతీయ రహదారిపై టోల్ ప్లాజా సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా, డీసీఎం వ్యాన్‌లో కామారెడ్డి నుండి హైదరాబాదుకు తలలుతున్న గోవులను పోలీసులు, హిందూ సంఘ నాయకులు చేజ్ చేసి మెదక్ జిల్లా నార్సింగ్ వద్ద పట్టుకున్నారు. టోల్ ప్లాజా వద్ద పోలీసుల కన్ను కప్పి వారికి చిక్కకుండా గోవుల లోడుతో వెళ్తున్న వ్యాన్ అక్కడ ఆపకుండా తీసుకెళ్లడంతో ఏఎస్ఐ జగదీష్ ఆధ్వర్యంలో పోలీసులు సినీ పక్కిలో చేజ్ చేశారు. పోలీసులకు సహాయంగా హిందూ సంఘాల నాయకులు సహకరించడంతో నార్సింగ్ వద్ద డీసీఎం వ్యాన్‌ను వదిలిపెట్టి డ్రైవర్ క్లీనర్ ఫరార్ అయ్యారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జగదీష్ తెలిపారు.

## డీజేలు ఉపయోగిస్తే కఠిన చర్యలు

**- ఎస్ఐ పుష్ప రాజ్**

**సూర్య రాజంపేట**



నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఎస్ఐ పుష్ప రాజు రాజంపేట ప్రజలకు సూచించారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ రాజంపేట మండల పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని, డీజేలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మండల ప్రజలు, యువకులు సహకరించాలని తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి

**- ఎస్సై వినయ్ కుమార్**

**సూర్య - నవీపేట్**




మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు నూతన సంవత్సర వేడుకల సమయం సమీపిస్తున్న వేళ ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేడుకలను జరుపుకోవాలని ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్సై వినయ్ కుమార్ మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 31న మండల వ్యాప్తంగా సాయంత్రం నుండి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, రాష్ గా బండి నడపడం, కేకలు పెడుతూ బైక్ పై వెళ్లడం, మహిళలను వేధించడం, నిబంధనలకు వ్యతిరేకంగా ఆర్కెస్ట్రా, డీజేలు, మైకులు, బాణాసంచాలు ఉపయోగించడం వంటి చర్యలకు పాల్పడితే న్యూసెన్స్ కేసులతో పాటు సంబంధిత కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీయకుండా పోలీసు వారి సూచనలను పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉంటూ సుఖ సంతోషాలతో వేడుకలను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులను చైతన్యవంతం చేయండి

## - ప్రిన్సిపాల్ ల సమావేశంలో జాయింట్ కలెక్టర్ అంకిత్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జూనియర్ కళాశాల స్థాయిలోనే విద్యార్థిని, విద్యార్థులను చదువుతోపాటు, క్రమశిక్షణ, యాంటీ డ్రగ్స్ పై చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఆయా కళాశాలలలో ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులపైనే ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ అంకిత్ అన్నారు. సోమవారం సాయంత్ర ం నిజామాబాద్ కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాయిం ట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, అన్ని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు ఇంటర్ బోర్డు సూచించిన మార్గ నిర్దేశకాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి పై చదువు మాత్రమే కాకుండా, వారి భవిష్యత్ పై, సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు చైతన్య పరచాలని అన్నారు. అలాగే విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని పెంపొందించేందుకుగాను ఎప్పటికప్పుడు వారిని చైతన్యవంతం చేస్తూ, జీవితం పై, భవిష్యత్తుపై అవగాహన కల్పించాలని అన్నారు. దీనికోసం ఇంటర్ బోర్డు సూచించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. మానసికంగా కృంగిపోకుండా, ఆత్మహత్య శరణ్యం అనే దానికి విద్యార్థులను దరి చేరకుండా, ఎప్పటికప్పుడు వారికి మానసిక డాక్టర్ల ద్వారా సమావేశ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే టెలి మానస్ పై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని అన్నారు.



జిల్లా ఆంటీ డ్రగ్స్ కమిటీ చైర్మన్ డి.ఎస్.పి శ్రీ సోమనాథ్ మాట్లాడుతూ ప్రతి కళాశాలలో విధిగా ప్రిన్సిపాల్ లు మత్తు పదార్థాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు వారిని ఎప్పటికప్పుడు చైతన్యవంతం చేయాలని సూచించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ కోల్పోకుండా కళాశాల స్థాయి నుండి ప్రారంభం కావాలని అన్నారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమల పూడి రవికుమార్ మాట్లాడుతూ కళాశాల స్థాయిలో ఇంటర్ బోర్డు కమిషనర్ సూచించిన మేరకు అన్ని కళాశాలలో వెంటనే సిలబస్ పూర్తి చేసి ప్రతి కళాశాలలో విద్యార్థులను రానున్న ప్రయోగ పరీక్షలకు, వార్షిక పరీక్షలకు సంసిద్ధం చేయాలని సూచించారు. ప్రతి కళాశాలలో సీ.సీ. కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి కళాశాలలో ఆంటీ డ్రగ్స్ కమిటీలు, ఆంటీ డ్రగ్ కమిటీ లు ఏర్పాటు చేసి విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించాలని సూచించారు. సైకాలజిస్ట్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ ప్రతి కళాశాల స్థాయిలో ఆంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థుల మానసిక స్థితిగతులను అంచనా వేసేందుకు ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల మానసిక. పరిస్థితిని అంచనా వేసి వారికి ఇంటర్ బోర్డు సూచించిన మేరకు మానసికంగా సిద్ధం చేయడానికి తాము అందుబాటులో ఉంటామని డాక్టర్ రవితేజ అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, ప్రైవేటు, ఎయిడెడ్, అన్ని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# కామారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజా గౌడ్

## - నూతన పాలకవర్గ కమిటీని ఖరారు చేసిన ప్రభుత్వం.... - షబ్బీర్ అలీ ఆశీస్సులు తీసుకున్న నూతన పాలకవర్గ సభ్యులు

## - నూతన కమిటీ ఏర్పాటుకు కృషి చేసిన షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపిన పాలకవర్గ సభ్యులు

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని సోమవారం రాత్రి ప్రభుత్వం ఖరారు చేసింది. కామారెడ్డి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా చిన్న మల్లారెడ్డి కి చెందిన కాంగ్రెస్ నాయకులు లక్ష్మి రాజా గౌడ్ ను ఎంపిక చేశారు. వైస్ చైర్మన్ గా మాచారెడ్డి మండలం మినుకూరి బ్రహ్మానందరెడ్డినిమార్కెట్ కమిటీ డైరెక్టర్ లుగా 14 అందులో నునావత్ గణేష్ నాయక్ గోగు జ్యోతి కందూర్ భూమయ్య తదితరులను ఎంపిక చేశారు. నియామక పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడంతో నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు చైర్మన్ లక్ష్మి రాజా గౌడ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలిని కలిసి ఆశీస్సులు తీసుకోవడం కాకుండా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు మంచి సేవ చేయాలని కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తీసుకురావాలని నూతన పాలకవర్గ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న రాజా గౌడ్ అనంతరం కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు. వార్డు సభ్యులుగా ఉప సర్పంచ్ గా ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ నుంచి గతంలో ఎన్నికయ్యారు. కష్టకాలంలో సైతం కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన రాజా గౌడ్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చిన్న మల్లారెడ్డి కి చెందిన రాజా గౌడ్ సతీమణి లక్ష్మికి కామారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకం కోసం కృషి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి పదవులను ఇస్తున్నట్లు తెలిపారు. కష్ట కాలంలో పార్టీ నమ్ముకొని పనిచేసిన వారికి తప్పకుండా కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లభిస్తుందని ఇందుకు నిదర్శనమే చిన్న మల్లారెడ్డి రాజాగౌడ్ సతీమణి లక్ష్మీ రాజా గౌడ్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలా శ్రీనివాస్ రావు పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజ గౌడ్ కొందరు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలకు పోలీస్ శాఖ నిబంధనలు

## - సిఐ చంద్రశేఖర్ రెడ్డి

**సూర్యకామారెడ్డి222**

కామారెడ్డి పట్టణంలోని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా అనైతిక కార్యకలాపాలకు దూరంగా ఉండేటట్లు మద్యం సేవించి విచ్చలవిడిగా వాహనాలను నడపకుండా ఉండాలని ప్రజలను ముఖ్యంగా యువతని కోరడం జరుగుతుంది ఈ సందర్భంగా కొన్ని ముఖ్యమైన సూచనలు తెలియజేస్తున్నాం ఇట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనం నడపరాదు అర్ధరాత్రి వరకు తిరగకూడదు మోటార్ సైకిల్ చేస్తూ మెయిన్ రోడ్లపై కాలనీలో గల్లీలలో తిప్పకూడదు ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్దాన్ని వినియోగించకూడదు ఎక్కడ కూడా డిజె సౌండ్ కి అనుమతి లేదు ఒకవేళ ఎవరైనా డీజే సౌండ్స్ పెట్టిన యెడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు నూతన సంవత్సర వేడుకలు ఆనందాలతో చేసుకోవాలని ఆయన హెచ్చరించారు ఇక్కడ కూడా రోడ్లపై కాలనీలలో పబ్లిక్ లో గాని ఈ మద్యం సేవించడం గేమింగ్ లో ఆడటం వంటివి చేయకూడదని రాష్ట్ర డ్రైవింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ త్రిబుల్ రైడింగ్ కేకులు కట్ చేయడంహైవే పై తిరగడం సంబరాలు చేయడం వంటివి నిషేధం అని తెలిపారు పోలీస్ స్టేషన్ పరిధిలో డిసెంబర్ 31న రాత్రి 9 గంటల నుండి జనవరి ఒకటిన్న




అర్ధరాత్రి వరకు నేషనల్ హోటల్ అశోక్ నగర్ చౌరస్తా మున్సిపల్ చౌరస్తా నిజాంబాద్ చౌరస్తా జీవధాన్యస్ రోడ్ పిఎస్ వద్ద రైల్వే స్టేషన్లో రామారెడ్డి చౌరస్తా రైల్వే గేట్ ఇంద్రనగర్ చౌరస్తా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకుగాను టికెట్లు మరియు డ్రగ్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు స్పెషల్ డ్రైవ్లు నిర్వహించబడును దీనికి ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో స్నేహితులతో శ్రేయోభిలాషులతో ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# బస్సు జాత ముగింపు సభ డిసెంబర్ 31న

## - చలో హైదరాబాద్ జయప్రదం చేద్దా..

## - జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపు

**సూర్య ఇందూరు**



ఈరోజు డిఎంహెచ్ఓ కి డిసెంబర్ 31న చలో హైదరాబాద్ గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల ఫిక్స్ వేతనం 18000 అమలుకై కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీకై చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గత మూడు సంవత్సరములుగా పెండింగ్ లో ఉన్నా లెప్రసీ, పల్స్ పోలియో టీ బి కంటి వెలుగు డబ్బులు వెంటనే చెల్లించాలని పారీతోషికం పేరుతో ఆశాలను వెట్టిచాకిరికి గురి చేస్తున్నారని అన్నారు. ఆశాలకు కనీస వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 18 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పి ంచాలని అధికారుల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. డిసెంబ ర్ 31న ఆశ వర్కర్లు చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో జరిగే ముగింపు సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సుకన్య రేణుక బాలమణి రమ సంగీత రేవతి సాహెరా రాధా రేణుక పాల్గొన్నారు.

# శ్రీ భాషిత పాఠశాలలో మాస్టర్ చెఫ్ ఫైర్లెస్ కుకింగ్.

**సూర్య ఆర్మూర్**



ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాలలో సోమవారం మాస్టర్ చెఫ్ ఫైర్లేస్ కుకింగ్ అనే కార్యక్రమం నిర్వహించారు. పిపి1, పిపి2, పిపి3 ప్లే గ్రూప్ విద్యార్థులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అన్ని రకాల తిను పదార్థాలను ఎలా చేస్తారనే విషయాన్ని పరిచయం చేశారు. వంట చేసే విషయంలో తల్లి కానీ బయట వారు కానీ పడే శ్రమను తెలియజేశారు. వంట చేసి అందించే వారి పట్ల కృతజ్ఞతా భావంతో ఉండాలని ఉపాధ్యాయినీలు, ప్రిన్సిపాల్ బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలేపల్లి సుందర్ మాట్లాడుతూ మాస్టర్ చెఫ్ వైర్లెస్ కుకింగ్ వంటి ఆక్టివిటీస్ ఏర్పాటు చేసి విద్యార్థులకు న్యూట్రిషనల్ ఫుడ్ అవశ్యకతను తెలుపుతూ చూపించడం జరిగిందన్నారు. ఆనవాయితీ పాశ్చాత్య దేశాలలో నేర్పించే విధానాన్ని శ్రీ భాషిత పాఠశాలలో నేర్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి తమ వంతుగా పండ్లు ఫలాలు పంపి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణాన్ని రాజకీయం చేస్తున్న కాంగ్రెస్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి :**



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు.. ప్రధానిగా పదేళ్లు సేవలు అందించిన మన్మోహన్ సింగ్ ను ఒక రబ్బరు స్టాంపుగా వాడుకొని అడుగడుగున అవమానించింది సోనియా, రాహుల్, మన్మోహన్ గారు తెచ్చిన ఆర్డినేన్స్ ను చింపేసిన ఘనత రాహుల్ కె దక్కుతుంది అన్నారు. మన్మోహన్ సింగ్ సేవలు గుర్తించిన బిజెపి కేంద్ర ప్రభుత్వం అధికారిక లాంచనాలతో అంత్యక్రియలను జరిపించి, ఢిల్లీలోనే స్మారక స్టాల్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం అయిందన్నారు.తెలంగాణ బిడ్డగా ఈ దేశానికి ప్రధానిగా సేవాలాందించిన పీవి నర్సింహారావు చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలు నిర్వహించకుండ అతని భౌతిక ఖాయాన్ని పార్టీ కార్యాలయంలో పెట్టనివ్వకుండ అవమానించిన పార్టీ కాంగ్రెస్.అది ఆనాడు తెలంగాణ బిడ్డకు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన గౌరవం అని అన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి రాగానే తెలంగాణ బిడ్డ పీవికి భారత రత్న ఇచ్చి గౌరవించిన పార్టీ బిజెపి అన్నారు.ఈనాడు మన్మోహన్ సింగ్ మరణం పట్ల ప్రతేక అసెంబ్లీ పెట్టి సంతాప తీర్మానం పెట్టడం పై తెలంగాణ బిడ్డగా ముఖ్యమంత్రి రేవంత్ ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.